TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 130 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.04.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మరో 40 వేల ఉద్యోగాలిస్తాం

సిద్దిపేట, హుస్నాబాద్ రూరల్ :అమృత్ తెలంగాణ: రెండున్నరేండ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి ఆశయ సాధనలో భాగంగా ఇప్పటికే 60వేల పోస్టులు భర్తీ చేశామని, త్వరలో మరో 40వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. 2023 డిసెంబర్ 3న ఓటు అనే ఆయుధంతో దుర్మార్గ పాలనను అంతమొందించి.. ప్రజాపాలనను తీసుకొచ్చారని గుర్తుచేశారు. బుధవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. ముందుగా రూ.262.78 కోట్లతో హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. హుస్నాబాద్ ప్రాంతానికి ఒక ప్రత్యేకత ఉందని, సర్దార్ సర్వాయి పాపన్న నేతృత్వంలో బహుజన రాజ్యానికి పునాదులు వేసిన గడ్డ అని అన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధనలో కరీంనగర్ ప్రజలు కీలక పాత్ర పోషించారని, రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని కరీంనగర్ వేదికగా సోనియమ్మ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని తెలిపారు. 60 ఏండ్ల కల నెరవేర్చిన సోనియమ్మను కలిసి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం అందించానని, ప్రధాని మోడీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కలిసి గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానించి వచ్చామని, అందుకే సభకు రావడం ఆలస్యమైందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదని, బీఆర్ఎస్ పాలనలో లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసి రుణ విముక్తులను చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు లక్షా 4 వేల కోట్ల రూపాయలు రైతుల కోసం ఖర్చు చేసినట్టు తెలిపారు. రూ. 8 వేల కోట్లు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కోసం ఖర్చు చేశామని, ఆడబిడ్డలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని అన్నారు.

పదేండ్లు అధికారంలో ఉన్నవాళ్లు హుస్నాబాద్‌కు సాగునీరు అందించే గండిపెల్లి, గౌరెల్లి ప్రాజక్టులను పూర్తి చేయలేదని ఆరోపించారు. హుస్నాబాద్ కేసీఆర్‌కు ప్రచారానికి సెంటిమెంట్ అని, నిధులు ఇవ్వడానికి కాదని అన్నారు. ప్రచారం మొదలు పెట్టేందుకు సెంటిమెంట్‌గా హుస్నాబాద్‌ను ఉపయోగించుకున్నారని తెలిపారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లను అభివృద్ధి చేసుకున్నారు కానీ హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకుల్లా తాము హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయబోమని, ఎన్ని నిధులైనా ఖర్చు చేసి అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ పేదలకు ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వలేదని, పదేండ్లు ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఈ పదేండ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇండ్లు కట్టిస్తామని తెలిపారు.

సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని, ఇవి మన గ్రామాల్లో వెలుగులు నింపే ఎన్నికలని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మంచోళ్లని ఎన్నుకోవాలని, ఏకగ్రీవం అయినా చేసుకోండి లేదా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పనిచేసి, గ్రామాలను అభివృద్ధి చేసే వాళ్లను సర్పంచులుగా ఎన్నుకోండి అని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అడిగిన రింగ్ రోడ్డు, ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, తాగు నీరు ఇతర పనులను చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజయ్ కుమార్, సత్యనారాయణ, సత్యం, నాయకులు వీహెచ్, సిరిసిల్ల రాజయ్య, వెంకట్రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భూధార్ కార్డులు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతులకు భూధార్ కార్డులను పంపిణీ చేస్తామని రెవెన్యూ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. తొలుత నక్షా లేని ఐదు గ్రామాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశామని అన్నారు. ఆ గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులతోపాటు సరిహద్దులు, కొత్త సర్వేనెంబర్లను కేటాయిస్తామని వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేండ్లలో రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖలో ప్రజల సౌలభ్యం కోసం విప్లవాత్మక మార్పులను తెచ్చామని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను రెండేండ్లలో పునర్నిర్మించామని అన్నారు. భూహక్కుల నుంచి రిజిస్ట్రేషన్ల వరకు సమూల సంస్కరణలను అమలు చేశామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకల్లా రెవెన్యూ, సర్వే, రిజిస్ట్రేషన్ శాఖల సమాచారంతో కూడిన సింగిల్ పేజీ డిజిటలైజేషన్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు.



విదేశీ సంస్థ రూపొందించిన ధరణి పోర్టల్ యాప్‌ను బంగాళాఖాతంలో వేశామని స్పష్టం చేశారు. దాని స్థానంలో జనవరి నాటికి భూభారతి కొత్త యాప్‌ను తెస్తామనీ, ఇందుకు సంబంధించి ఎన్ఐసీ కసరత్తు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో 413 గ్రామాల్లోని భూములకు నక్షాలు లేవని అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఐదు గ్రామాలను ఎంపిక చేశామనీ, నక్షాలతోపాటు భూమికి సరిహద్దులు, సర్వేనెంబర్లను కేటాయిస్తామని వివరించారు. ఆయా గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులను సిద్ధం చేశామనీ, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిణీ చేస్తారని చెప్పారు. పట్టణాల్లో ఉన్న వాటిని తీసేస్తే మిగిలిన 373 గ్రామాల్లో రెండో విడతలో భూధార్ కార్డుల పంపిణీ చేపడతామని అన్నారు. మూడో విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల చొప్పున వివాదం లేకుండా అభద్రత లేకుండా భూభారతి చట్టాన్ని అమలు చేస్తామన్నారు. ఆ తర్వాత అన్ని గ్రామాల్లోని రైతులకు భూధార్ కార్డులిస్తామని చెప్పారు. ఆలస్యమైనా పారదర్శకంగా ఈ ప్రక్రియను చేపడతామని అన్నారు.

డిసెంబర్ నాటికి లైసెన్స్‌డ్ సర్వేయర్లు

రాష్ట్రంలో 10,543 రెవెన్యూ గ్రామాలున్నాయని మంత్రి పొంగులేటి చెప్పారు. ఆరు వేల మంది వీఆర్వోలను నియమించామని అన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం 10,400 మంది దరఖాస్తు చేశారని వివరించారు. మొదటి విడతలో 3,490 మంది అర్హత సాధించారని అన్నారు. ప్రతి మండలానికి నలుగురు లేదా ఆరు మంది సర్వేయర్లున్నారని చెప్పారు. మరో 2,500 మంది సర్వేయర్లను డిసెంబర్ చివరినాటికి నియమిస్తామని వివరించారు. భూసర్వేకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామన్నారు. అందుకోసం 400 రోవర్లను కొనుగోలు చేశామని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలోని 2.29 కోట్ల సర్వే నెంబర్లకు భూధార్ నెంబర్లను కేటాయించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు.


జనవరి నాటికి భూసమస్యలు పరిష్కరిస్తాం

రాష్ట్రంలో ఇంతవరకు భూ సమస్యలకు సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో అర్హత కలిగిన వాటిని జనవరి నెలాఖరుకల్లా పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి అన్నారు. సమస్యలున్న వాటి కోసం ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలను వెలికితీసేందుకు ఇంతవరకు రెండు జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ జరుగుతోందనీ, వాటి ఫలితాలను గమనించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో 2.45 లక్షల ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా తొమ్మిది లక్షల దరఖాస్తులొచ్చా యని అన్నారు. అందులో న్యాయపరమైన చిక్కులున్న వాటిని గుర్తించి సరైన సమాధానంతో తిరస్కరించామని చెప్పారు. 6.45 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. సాదాబైనామాకు 9.25 దరఖాస్తులొచ్చాయని వివరించారు. ఇబ్బందుల్లేని దరఖాస్తులను పరిష్కరిస్తామని చెప్పారు. అవసరమైతే జీవోను సవరిస్తామని అన్నారు. 58, 59 జీవోలకు సంబంధించిన దరఖాస్తుల్లో పారదర్శకంగా ఉన్న వాటిని పరిష్కరిస్తామని వివరించారు.

111 జీవో పరిధిలోని భూములకు సంబంధించి చట్టప్రకారమే నడుచుకుంటామని అన్నారు. 1/70 చట్టానికి సంబంధించి కమిటీ వేస్తామని చెప్పారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వచ్చి గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండా స్లాట్ బుకింగ్ విధానాన్ని తెచ్చామని వివరించారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడు దశల్లో ఈ స్లాట్ బుకింగ్‌ను ప్రవేశపెట్టామని చెప్పారు. కార్పొరేట్ స్థాయిలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను దశల వారీగా నిర్మిస్తున్నామని అన్నారు. హిల్ట్ పాలసీపై బీఆర్ఎస్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని చెప్పారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ మంత్రి ముడుపులు ఇచ్చిన వారికే ల్యాండ్ కన్వర్షన్ చేశారని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో అందరికీ ల్యాండ్ కన్వర్షన్ చేసుకునేందుకు అవకాశం కల్పించామనీ, అవినీతి తావెక్కడ ఉందని ప్రశ్నించారు. నాడు చేసిన ల్యాండ్ కన్వర్షన్ వివరాలను బయటపె డతామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వరకూ నామినేషన్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో రెండో దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం మంగళవారం అర్ధరాత్రి వరకూ కొనసాగింది. చివరి రోజు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. రాష్ట్రంలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డులకు రెండోదశలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి దాఖలైన నామినేషన్ల వివరాలను ఎన్నికల సంఘం అధికారులు బుధవారం వెల్లడించారు. సర్పంచ్ పదవికి 28,278 నామినే షన్లు, వార్డు స్థానాలకు 93,595 నామినే షన్లు దాఖలయ్యాయి. సర్పంచ్ పదవికి అత్యధికంగా నల్లగొండ జిల్లాల్లో 2,116 నామినేషన్లు దాఖలయ్యా యి. ఈ జిల్లాలో రెండు రోజుల్లో 883 నామినేషన్లు దాఖలు కాగా, చివరి రోజు 1,233 నామినేషన్లు దాఖలైనట్టు అధికారులు తెలిపారు. ఆ తర్వాత అత్యధిక నామినేషన్లు దాఖలైన రెండో జిల్లాగా సూర్యాపేట నిలిచింది.




ఈ జిల్లాల్లో 181 గ్రామ పంచాయతీలకు 1,447 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత సంగారెడ్డి జిల్లాలో 243 జీపీలకు గాను 1,444 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యల్పంగా ములుగు జిల్లాలో 52 జీపీలకు గాను 288 నామినేషన్లు దాఖలయ్యాయి. వార్డుల వారీగా రెండోదశలో మొత్తం 38,342 వార్డులకు 93,595 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యధిక నల్లగొండ జిల్లాలో 2,418 వార్డులకు గాను 6,120 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత సంగారెడ్డి జిల్లాలో 2,164 వార్డులకు గాను 4,965 నామినేషన్లు దాఖలయ్యాయి. అత్యల్పంగా ములుగులో 420 వార్డు స్థానాలకు గాను 1,109 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. సర్పంచ్, వార్డు మెంబర్లకు దాఖలైన నామినేష్ల పరిశీలన బుధవారం రాత్రి వరకు కొనసాగు తూనే ఉంది. పరిశీలన పూర్తయిన తర్వాత ఎన్నికల సంఘం అధికారులు సక్రమంగా ఉన్న నామినేషన్ల వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

నేటి నుంచి రెండో దశ అప్పీళ్లు

తిరస్కరణకు గురైన నామినేషన్లపై అభ్యర్థి సంబంధిత రెవెన్యూ డివిజనల్, సబ్ కలెక్టర్ వద్ద రిటర్నింగ్ అధికారిపై డిసెంబర్ 4న అప్పీల్ చేసుకోవచ్చు. డిసెంబర్ 5న అప్పీళ్లను పరిష్కరిస్తారు. డిసెంబర్ 6న నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించి ఆల్ఫాబెటికల్ వారీగా ఎన్నికల గుర్తులను కేటాయిస్తారు.

## విజన్ డాక్యుమెంట్‌కు సవాళ్లెన్నో..?

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నీళ్లు, నిధులు, నియామకాలనే ట్యాగ్‌లైన్లతో తెలంగాణ ఉద్యమం కొనసాగింది. ఆ తర్వాత నూతన రాష్ట్రం ఏర్పడింది. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో పురుడు పోసుకున్న తెలంగాణలో ప్రజల సామాజిక, ఆర్థిక జీవన స్థితిగతులు కొంత మారినప్పటికీ వ్యవసాయం, నీటి పారుదల, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన, ఉపాధి, ఉద్యోగాలు తదితర రంగాల్లో చెప్పు కోదగిన మార్పు రాలేదనే చెప్పాలి. అందువల్ల రాష్ట్రాభివృద్ధికి కీలకమైన రైతులు, యువత, మహిళాభ్యుదయమే లక్ష్యంగా తాము 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్-2047' డాక్యుమెంట్‌ను రూపొందించామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది.

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో 'విజన్ 2020', ఆయన జమానాలోనే 'స్వర్ణాంధ్ర' నినాదం, తెలంగాణ వచ్చాక 'బంగారు తెలంగాణ' స్లోగన్%ా% ఈ కోవలోనే ఇప్పుడు 'రైజింగ్ తెలంగాణ విజన్-2047ః డాక్యుమెంట్ రాబోతోందా? అనే అనుమానాలూ కొందరిలో లేకపోలేదు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటిదాకా పలు ప్రభుత్వాలు రూపొందించిన ప్రణాళికలు, వాటి అమలు తీరును పరిశీలిస్తే%ా%'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే%ా%' అనే విధంగా పరిస్థితి తయారైంది.

ఈ నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెబుతున్న 'విజన్ డాక్యుమెంట్-2047'పై సానుకూల, ప్రతికూల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డాక్యుమెంట్‌లో ప్రభుత్వం పేర్కొన్న లక్ష్యాలు, ప్రణాళికలు ఆచరణాత్మకంగా ఉండాలని సామాజిక, ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు. ప్రజలు కేంద్రంగా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని వారు కోరుతున్నారు. లక్ష్యాలు, వాటి సాధనకు అవసరమైన వనరుల మధ్య అంతరం లేకుండా చూసుకోవాలని, లేదంటే విజన్ డాక్యుమెంట్ సఫలీకృతం కాబోదని హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం%ా% విజన్ డాక్యుమెంట్‌లో స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను పొందుపరుస్తోంది.

ఇందులో భాగంగా వ్యవసాయం, సాగునీటి పారుదల, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన, పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించటం అనే అంశాలను ప్రాతిపదికగా తీసుకుంది. రైతులు, మహిళలు, యువత అభివృద్ధే లక్ష్యంగా డాక్యుమెంట్‌లో పలు అంశాలను చేర్చబోతున్నామని ప్రభుత్వం పేర్కొంది. ఇదే నిజమైతే ఆ డాక్యుమెంట్ అమలుకు నిధులెక్కడి నుంచి సమీకరిస్తారనేది శేష ప్రశ్నగా మిగిలింది. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల అప్పు నెత్తి మీద ఉందంటూ సీఎం సహా మంత్రులందరూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాంటప్పుడు రాష్ట్ర ఆదాయం పెరగకుండా, ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను సృష్టించు కోకుండా ప్రణాళికలను ఎలా అమలు చేస్తారనే చర్చ నడు స్తోంది. దీనికి ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.




అప్పుల తిప్పలెలా%ా?

తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమంటూ ప్రభుత్వం చెబుతోంది. ఇది సాధ్యం కావాలంటే ముందు ఖజానాకు భారంగా ఉన్న రూ.8 లక్షల కోట్ల అప్పులు, వాటికి ఏడాదికి సగటున రూ.12 వేల కోట్ల నుంచి రూ.15 వేల కోట్ల వరకు చెల్లిస్తున్న వడ్డీల గురించి కూడా ప్రస్తావించాలి. బాండ్ల రూపంలో ఆర్బీఐ వద్ద నుంచి లెక్కకు మిక్కిలిగా తెస్తున్న రుణాలపై కూడా సర్కారు వివరణివ్వాలి. బడ్జెట్‌లో పేర్కొన్న అప్పులు, బడ్జెటేతర (కార్పొరేషన్ల పేర తెచ్చిన) రుణాలను ఎలా తీరుస్తారు? ఎప్పటిలోగా ఈ భారం నుంచి బయట పడతారనే విషయాలను కూడా ప్రభుత్వం సహేతుకంగా వివరించాలి. అప్పుడే విజన్ డాక్యుమెంట్‌కు సమగ్రత వస్తుందని, విశ్వసనీయత ఏర్పడు తుందని ఆర్థికనిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

బకాయిల సంగతేంటి..?

గత పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో మాదిరిగానే ఇప్పటి కాంగ్రెస్ జమానాలోనూ బకాయిలు విపరీతంగా పేరుకుపోతున్నాయి. రైతు భరోసా కింద వానాకాలం పంట కోసం జూన్‌లో రూ.9 వేల కోట్లను ప్రభుత్వం చెల్లించింది. ఇప్పుడు మళ్లీ ఎండాకాలం పంట కోసం మరో రూ.9 వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద తొలి విడతలో రూ.300 కోట్లు విడుదల చేశారు. మలి విడత కింద ఇప్పుడు మరో రూ.300 కోట్లను విడుదల చేయాల్సి ఉంది.

## కోకాపేట భూములతో భారీ ఆదాయం



హైదరాబాద్(హెచ్ఎమ్‌డీఏ) :అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లాలోని కోకాపేట ప్రాంతంలో నియోపోలిస్ ఈ-వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగానే ఆదాయం వస్తోంది. గతంతో పోల్చితే 87 శాతం రెట్టిపు స్థాయిలో ఈ భూముల ధర పలికింది. ఇటీవల మూడు దఫాలుగా వేసిన ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.3708 కోట్ల ఆదాయం వచ్చింది. బుధవారం మూడో దఫా నిర్వహించిన వేలంలో ప్లాట్ నెం.19ను యులా కన్స్ట్రక్షన్స్, గ్లోబస్ ఇన్ఫ్రాకాన్ సంస్థలు ఎకరాకు రూ.131 కోట్లతో దక్కించుకున్నాయి. ప్లాట్ నెం.20ను బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎకరాకు రూ.118 కోట్లతో ప్లాట్ సొంతం చేసుకున్నాయి.

# జాతీయ రహదారిపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా పరిధిలో జాతీయ రహదారుల్లో ఏర్పడ్డ గుంతలను వెంటనే పూడ్చివేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రహదారుల మరమ్మత్తులపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలం కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లా పరిధిలో పలు రహదారులు దెబ్బతిన్నాయని, వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. జాతీయ రహదారులపై ఏర్పడ్డ గుంతలను త్వరితగతిన పూడ్చాలని పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని వివరించారు. ప్రజలు తమ నివాస ప్రాంతాలలో గాని, ఇతర ప్రాంతాలలో గాని రోడ్లపై గుంతలు, దెబ్బతిన్న రోడ్లు గుర్తిస్తే వెంటనే తాము రూపొందించిన క్యూఆర్ కోడ్ ద్వారా, ఆయా రోడ్లకు సంబంధించిన ఫోటోలను వివరాలతో సహా పంపాలని చెప్పారు. రోడ్ల మరమ్మతుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. రోడ్ల మరమ్మత్తుల ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణాను అందుబాటులోకి తీసుకు రాగలుగుతామని చెప్పారు. దీని ద్వారా



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రమాదాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాతీయ రహదారి సంస్థ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సుభాష్ బాబు, మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక డ్రైవ్ ద్వారా పట్టణంలో రోడ్ల మరమ్మత్తు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ప్రత్యేక డ్రైవ్ ద్వారా నిర్మల్ పట్టణంలో రోడ్లకు మరమ్మత్తులు చేపడతామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. వర్షాకాలం భారీ వర్షాలు వరదల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న రోడ్లు అన్నింటికీ మరమ్మత్తులు పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే రోడ్ల మరమ్మతులకు సంబంధించి దెబ్బతిన్న రోడ్లను అధికారులు గుర్తించారని తెలిపారు. పట్టణ ప్రజలు ఎవరైనా తమ ప్రాంతంలో రోడ్లపై గుంతలు ఉన్నట్లయితే, తాము ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా రోడ్లపై ఉన్న గుంతల ఫోటోలు వివరాలు నమోదు చేస్తే, అధికారులు ఆ రోడ్లకు మరమ్మత్తులు చేపడతామని కలెక్టర్ చెప్పారు. కాబట్టి ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో రోడ్లపై ఉన్న గుంతల వివరాలను తెలియజేయాలని కోరారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# దివ్యాంగులు తమ అన్ని హక్కులను పొందాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి దివ్యాంగులు తమకు ఉన్న హక్కులన్నింటినీ పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో కలెక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కొరకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దివ్యాంగులకు ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాలలో రిజర్వేషన్లను ఉపయోగించుకోవాలన్నారు. అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలన్నారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయితీ రుణాలు పొంది వ్యాపారాలలో రాణించాలని వివరించారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా భవిత కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలో ఇప్పటికే 10 భవిత కేంద్రాలను అత్యంత ఆధునీకంగా నిర్వహిస్తున్నామని, ముమ్మందు మరిన్ని భవిత కేంద్రాలను ఆధునీకరించడంతోపాటు, ఫిజియోథెరపిస్ట్ లను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. అర్హులైన దివ్యాంగులకు యుడిఐడి కార్డులను అందిస్తున్నట్లు వివరించారు. దివ్యాంగుల హక్కుల గురించి అవగాహన కలిగేలా న్యాయ నిపుణులు, ఎన్జీవోలతో కలిసి ప్రత్యేక వర్క్ షాప్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని, దివ్యాంగులకు ఇటీవలి నిర్వహించిన క్రీడ పోటీలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు దివ్యాంగులు కలెక్టర్, అధికారులను శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, దివ్యాంగులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు మత్స్య సంపదపై దృష్టి సాధించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మత్స్యకారులు మత్స్య సంపద పెంపు పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్ గ్రామంలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారులు మత్స్య సంపద వల్ల ఆర్థికంగా బలపడవచ్చు అని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలు, సరైన సైజుకు రాగానే, చేపలను పట్టి విక్రయించి లాభాలు పొందాలని ఆశించారు. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఏడి



ఫిషరీస్ రాజనర్సయ్య, తాసిల్దార్ ప్రభాకర్, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ పట్టణంలో చేపట్టిన రోడ్ల మరమ్మత్తుల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ చౌక్ సమీపంలో కొనసాగుతున్న రోడ్డు మరమ్మత్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో గత వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను సకాలంలో గా పూర్తి చేయాలని అన్నారు. గుంతల రోడ్ల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని వివరించారు. మరమ్మత్తుల పనులన్నింటినీ నాణ్యవంతంగా చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షించాలని సూచించారు. వర్షాకాలం రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పనులు చేపట్టాలని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఫుట్ పాత్ కు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. పట్టణంలో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు కలెక్టర్ హామీ ఇచ్చారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవలి నిర్మాణం పూర్తయిన మినీ ట్యాంక్ బండ్ పార్కును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి హరిభువన్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో అబ్జర్వర్లు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలి

## గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) తమ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నిక విధుల్లో పాల్గొనబోయే సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ అయేషా మస్రత్ ఖానం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహించబోయే అధికారులకు ముందుగానే సమాచారం అందించామని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్



ఓటు విధానాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం.

పంచాయితీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా, ఎన్నికకు ముందు, ఎన్నిక సమయంలో, ఎన్నిక తర్వాత, ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. సమయానుసారం ఓటింగ్ నమోదు వివరాలను పైఅధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అందించిన కరదీపికలను అనుసరించాలని చెప్పారు. ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. రెండో దశలో భాగంగా మరోసారి సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందిస్తామని అన్నారు. ఎన్నికల నిర్వహణలో నిర్దేశించిన అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. పలువురు శిక్షకులు మైక్రో అబ్జర్వర్లకు తమ ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఎల్డీఎం రామ్ గోపాల్, శిక్షకులు, మైక్రో అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగుల్లో లోపాలను ఎత్తి చూపకుండా వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అందించాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా చిన్నారులకు కేక్ కట్ చేసి తినిపించారు. దివ్యంగులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యంగులు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని, వారిలోని లోపాలను ఎత్తి చూపకుండా సరైన మార్గంలో ప్రోత్సహిస్తే అద్భుత్రాలు సృష్టిస్తారని అన్నారు. ఇటివల కట్ట సింహాచలం అనే అంధ దివ్యంగుడు ఐఏఎస్ సాధించిన విషయాన్నీ గుర్తు చేస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకుంటూ దివ్యంగులు ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్క, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ సాధన, అధికారులు, దివ్యంగులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి నలుగురు సర్పంచులు ఏకగ్రీవం

నపర్తి :అమృత్ తెలంగాణ: మొదటి దశ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున మేము బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా గణపురం మండలంలోని నాలుగు గ్రామపంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికైన బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని బుధవారం కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తమ పార్టీకి అండగా నిలిచిన ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ నిరంతరం ప్రజల సమస్యల పట్ల స్పందించామని ప్రజలు బి.ఆర్.ఎస్ పార్టీయే మాకు అండ అని నమ్మి నలుగురు సర్పంచులను ఏకగ్రీవం చేశారని తెలిపారు. ఇదే ఉత్సాహముతో పార్టీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి, గత ప్రభుత్వ పథకాలను ప్రజలకు గుర్తు చేసి ప్రజల అభిమానాన్ని సంపాదించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగించాలని పిలుపునిచ్చారు. మొదటి దశ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్‌లను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఖిల్లా ఘనపురం మండలం కర్నే తండాకు చెందిన కడావత్ కృష్ణ నాయక్ భార్య కూడా శాంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. ఈ గ్రామపంచాయతీలో సర్పంచును



ఏకగ్రీవం చేయడం రెండవ సారని తెలిపారు. ఖిల్లా ఘనపురం మండలం కోతులకుంట తండా కు చెందిన మూడవ పాండు భార్య కేతావర్ చంద్రమ్మ, గోపాల్పేట మండలం ఆముదాల కుంట తండా ముదావత్ శంకర్ నాయక్ భార్య ముదావత్ కవిత, గోపాల్పేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బంగారయ్యలు సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుని తమ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రజల విశ్వాసానికి కట్టుబడి పనిచేస్తామని మరొక్కసారి ఏకగ్రీవం చేసిన గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# చారకొండ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా గుండె శివుడు

చారకొండ : అమృత్ తెలంగాణ: చారకొండ గ్రామంలో యువ నాయకుడు గుండె శివ గౌడ్ చారగొండ గ్రామంలో సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. గ్రామంలో యువకులు బైకుపై ర్యాలీ తీసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నామినేషన్ కి కదిలారు. ఈ సందర్భంగా గుండె శివ గౌడ్ మాట్లాడుతూ. చారగొండ గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. చారకొండ గ్రామ ప్రజలు మహిళలు గ్రామ యువకులు ఆశీర్వదించాలని



ఆయన కోరారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా ఉంటానని, గ్రామ సమస్యలను తన సమస్యలుగా భావించి తీరుస్తానని ఆయన తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండి సేవ చేయడానికి తాను ముందు ఉంటానని ఆయన పేర్కొన్నారు.

# భైంసాలో లయన్స్ క్వెస్ట్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభం







లైన్స్ క్లబ్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్ షాప్ లో మాట్లాడుతున్న అదృశ్యం

నిర్మల్ జిల్లా భైంసా, డిసెంబర్ 3: అమృత్ తెలంగాణ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వేదం తపోవన స్కూల్, కాత్గాం, భైంసాలో లయన్స్ క్వెస్ట్ స్కిల్స్ అండ్ అడోలెసెన్స్ టీచర్స్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ డైమండ్ మరియు లయన్స్ క్లబ్ బాసర్ సంయుక్తంగా నిర్వహించాయి. ముఖ్య అతిథిగా 320D డిస్ట్రిక్ట్ గవర్నర్ PMJF Ln. A. అమర్నాథ్ రావు గారు దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ Ln. మర్రి ప్రవీణ్, ప్రోగ్రామ్ చైర్మన్ Ln. వి. వెంకటరమణ రాజు, ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ Ln. డా. లక్ష్మీ మూర్తి (LCIP), ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ Ln. వడేకర్ లక్ష్మణ్, ప్రెసిడెంట్ MJF Ln. కదం మోహన్ రావు పటేల్, MJF Ln. భోస్లే నందకిశోర్, Ln. డా. ముత్యం రెడ్డి, శ్రీ శేషారావు పటేల్ మరియు వేదం స్కూల్ స్పాండెంట్ డా. శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు. మొత్తం 15 స్కూళ్ల నుండి 30 కంటే ఎక్కువమంది టీచర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. గవర్నర్ అమర్నాథ్ రావు, మాట్లాడుతూ లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రామ్ టీచర్లు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు అత్యంత ఉపయోగకరమైనదని, పాల్గొనే ప్రతి స్కూల్ ఈ శిక్షణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. లయన్స్ క్వెస్ట్ ప్రపంచవ్యాప్తంగా 100 కి పైగా దేశాల్లో అమలవుతున్న సామాజిక-భావోద్వేగ విద్య (Social Emotional Learning) కార్యక్రమం. ఈ ప్రోగ్రామ్ లైఫ్ స్కిల్స్, విలువల విద్య, యౌవన దశ అవగాహన, క్లాస్‌రూం నిర్వహణ, విభేదాల పరిష్కారం, పాజిటివ్ డిసిప్లిన్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వం, టీమ్‌వర్క్ వంటి అంశాలపై శాస్త్రీయంగా రూపొందించబడింది. ఈ శిక్షణ ద్వారా టీచర్లు సానుకూల క్లాస్‌రూం వాతావరణం సృష్టించడం, విద్యార్థుల భావోద్వేగ అవసరాలు అర్థం చేసుకోవడం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం, సమస్య పరిష్కార నైపుణ్యాలు అభివృద్ధి చేయడం వంటి అంశాలను నేర్చుకుంటారు. వర్క్‌షాప్‌లో క్రియాత్మక కార్యక్రమాలు, గ్రూప్ చర్చలు, పాత్రధారణలు, కేస్ స్టడీలు మరియు ప్రాయోగిక అమలు మాడ్యూల్స్ నిర్వహించబడుతున్నాయి. ట్రైనర్Ln డా.లక్ష్మీ మూర్తి, అనుభవం పాల్గొనే టీచర్లకు విశేష ప్రేరణ కలిగిస్తోంది. కార్యక్రమం సందర్భంగా టీచర్స్ మాన్యువల్స్ మరియు స్టూడెంట్స్ వర్క్‌బుక్స్‌ను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. లయన్స్ క్వెస్ట్ ప్రోగ్రామ్ విద్యా నాణ్యతను మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం రేపటితో కొనసాగుతుంది.

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి : పి. సుదర్శన్ రెడ్డి





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని.. అనంతరం జరిగే బహిరంగ సభకు జిల్లాలోని, అన్ని నియోజకవర్గల నుండి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. సీఎం పర్యటన నేపథ్యంలో నేడు ఆదిలాబాద్ లో కాంగ్రెస్ కార్యకర్తలతో . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా డిసెంబర్ 3న అభివృద్ధి పనులు చేపట్టబోతున్నారని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపనతో పటు పలు పనులు శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొననున్నారని మంత్రి అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో బహిరంగ సభ ఉంటుందని అత్యధిక సంఖ్యలో జనసమీకరణ చేసి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు .ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, , తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్ ఇంచార్జులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఆడే గజేందర్, శ్యామ్ నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి, గంద్రత్ సుజాత, గణేష్ రెడ్డి, సంతోష్ రావు , డేరా కృష్ణ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్ర శేఖర్, మాజీ వైస్ ఎంపిపి అట్ల గోవర్ధన్ రెడ్డి, రహీం ఖాన్, రెండ్ల రాజన్న , ప్రవీణ్ రావుల, అలీమ్ ఖాన్ ,సమీఉల్లా ఖాన్ , దినేష్ ,అక్షయ్ తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం

## కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్......





దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ఉండాలి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా డిసెంబర్ 3 అమృత్ తెలంగాణ అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ కార్యక్రమం నిర్మల్ జిల్లా కేంద్రం లోని టీఎన్జీవో భవనంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అబిలాష అభినవ్ దివ్యంగుల మరియు మహిళ శిశు, వయో వృద్ధుల అధికారి డిడబ్ల్యు నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఫైజన్ అహ్మద్, హాజరై దివ్యంగులు ఆత్మ విశ్వాసం తో ఆటల్లో గాని, చదువుల్లో గాని, ముందుకు వెళ్ళాలని సూచించారు. దివ్యంగులకు సబ్సిడీ రుణాలు మరియు సంఘ లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. అలాగే నిర్మల్ జిల్లా కలెక్టర్ నిర్మల్ జిల్లా జల సంరక్షణ లో అవార్డు వచ్చినందుకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను పూల బొక్కేతో స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ శుభాకాంక్షలు తెల్పినరు. ఈ కార్యక్రమంలో జడ్జి మేడం రాధిక, %ణ=ఋా౯ణ% విజయలక్ష్మి మేడం,జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న సార్, నిర్మల్ జిల్లా దివ్యంగుల ఇంచార్జ్ రవికాంత్, సిబ్బంది మురళి, నిర్మల్ జిల్లా దివ్యంగుల సంఘల అధ్యక్షులు సట్టి సాయన్న, రియాజ్, ఇసాక్, ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్, దివ్యంగులు సాయరెడ్డి, నర్సయ్య, స్వప్న, పుష్ప, పంచాపుల, నిషిత, నిర్మల్ జిల్లా అన్ని మండలాల సంఘల అధ్యక్షులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ



కుస్లి గ్రామపంచాయతీ నుండి సర్పంచ్ కు నామినేషన్ వేసిన ప్రవీణ్ పటేల్



నర్సాపూర్ జి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆఇటి భీమ్ రెడ్డి,

నర్సాపూర్ (జి): మండలంలో 13 గ్రామ పంచాయతీల గాను సర్పంచులకు 82 , వార్డు సభ్యులకు 274 నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో పుష్పలత, ఎంపీఓ తిరుపతిరెడ్డి తెలిపారు.

# 100 మంది బిజెపి కార్యకర్తలు పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలో చేరిక..

## వారికి కాంగ్రెస్ కండువాప్పి పార్టీలోకి ఆయనించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి....

నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 3 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కుబీర్ మండలం లోని గోడపూర్, గ్రామం కి చెందిన బిజెపి పార్టీ బూత్ అధ్యక్షుడు మోరే అవినాష్ పటేల్, దిగంబర్ పాటిల్,మహబూబ్, దత్తత్రి పటిల్, సాయినాథ్, వాసేమియా , గంగాధర్ దత్తు, మాణిక్ రావు, జగ్గారావు,అశోక్ పాటిల్, శ్రీకాంత్ పటేల్, బాపూజీ, సలీం, బాబురావు, గంగాధర్ పాటేల్,రోహిదాస్, బాజీరావు, సురేష్ పాటేల్,దత్త హరి కథం, గంగాధర్ మోరె,గంగాధర్, రాజు, సాయన్న, మొహిద్దిన్, సిందే దత్తు పాటిల్,మారుతీశానే మున్నాభాయి మరియు సీనియర్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ హైమద్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండీ ఫరూక్, అహ్మద్, గోడ పూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిందే సాహిబ్రావ్ పాటేల్,గణేష్ పాటిల్,ఆనంద్ పాటేల్, సాయినాథ్ పటిల్, మారుతి, హిరా మాన్ ప్రసాద్ పాటిల్ మరియు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు మూడంచెల భద్రత.

700 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన భద్రతా చర్యలు.
9 సెక్టార్లు గా విభజించి బందోబస్తు ఏర్పాటు.
హెలిపాడ్, మీటింగ్ ప్లేస్, పార్కింగ్, రోడ్ అన్ని ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు.
సిబ్బంది అందరూ కేటాయించిన విధులలో సక్రమంగా ఉండాలి.
ఎవరికి కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో వారే పార్కింగ్ చేసేలా చూడాలన్నారు.
సిబ్బందికి చేయవలసిన విధులపై సూచనలు.
సమావేశానికి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలన్నారు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేయబడిన బందోబస్తు సిబ్బందితో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సమావేశం నిర్వహించారు. ఈరోజు స్థానిక ఎస్టియు భవన్ నందు ఏర్పాటుచేసిన సిబ్బంది సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటనకు మూడంచల భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని. 700 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఆలోచనయ సంఘటనలు చీల్ చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సమావేశాన్ని పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు ఎవరికి కేటాయించిన విధులలో వారు సక్రమంగా నిర్వహిస్తూ, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బందోబస్తు మొత్తాన్ని 9 సెక్టార్లుగా విభజించి బందోబస్తు ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్య అతిథి హెలి ప్యాడ్, కాన్వాయ్, కాన్వాయ్ లో బందోబస్తు, రూట్ బందోబస్తు, మీటింగ్ ప్లేస్, ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్, పార్కింగ్, ట్రాఫిక్, బాంబు స్క్వాడ్ బృందాలు అన్నింటితో 700 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పార్కింగ్ విషయంలో టూవీలర్ పార్కింగ్ రామ్ లీలా మైదానం, స్థానిక సైన్స్ డిగ్రీ కళాశాల, ఆటోలు కార్ల పార్కింగ్ ప్రదేశం డైట్ కళాశాల మైదానం. భారీ వాహనాలకు బస్సులకు తిరుమల పెట్రోల్ బంక్ ఎదురు నుండి మావల పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ బాయ్స్ కళాశాల నందు పార్కింగ్ చేయాలని తెలిపారు. రేపటి రోజు పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్స్ ఉండనున్నట్లు అంకోలి, తంతోలి గ్రామ ప్రజలు కె ఆర్ కె కాలనీ మావుల పోలీస్ స్టేషన్ మీదుగా పట్టణంలోనికి చేరుకోవాలని, ఆర్ ఆర్ నగర్ హ్యాండీక్యాప్ కాలనీ ప్రజలు మాల పోలీస్ స్టేషన్ మీదుగా పట్టణంలోనికి చేరుకోవాలని తెలిపారు. ఇద్దరు అదనపు ఎస్పీలు, ఏడుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుల్స్, 60 మంది మహిళా సిబ్బంది,40 స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బందిచే సాయుధ పోలీసు సిబ్బందిచే బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, బి సురేందర్ రావు, ఏఎస్పి పి మౌనిక ఐపిఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు 30 రగ్గులు పంపిణీ చేసిన మా అమ్మ నాన్న ఫౌండేషన్







రంగులను అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలో తీవ్ర గా భయంకరంగా చలి మనం ఇంట్లో ఉండి అన్ని కిటికీలు మూసుకొని ఇంకా రెండు రగ్గులు కప్పుకున్న ఆగని చలితో ఉక్కిరిబిక్కిరి అయితాము కానీ నిరుపేదలైన వీరు బహిరంగ ప్రదేశంలో చిన్నగా గుడిసెలు వేసుకొని చంటి పిల్లలతో ఈ భయంకరమైన చలిలో ఎలా నిద్రిస్తున్నారో ఆలోచిస్తేనే భయంకరంగా ఉంటుందిలి. వీరి బాధను తెలుసుకొని నర్సాపూర్ మండలంలోని ఆర్లి ఎక్స్ రోడ్ వద్ద గుడిసెలు వేసుకొని ఉన్నా నిరుపేదలకు దాతలు సుబ్బలక్ష్మి మరియు మధుసూదన రెడ్డి లి ఆర్థిక సహాయంతో మా అమ్మ నాన్న ఫౌండేషన్‌లి ఆధ్వర్యంలో చైర్మన్ యం ఆంజనేయులు దాదాపు 30 మందికి రగ్గులనులి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా మిత్రులు శ్రీనివాస్, సాయన్న,కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా అధ్యక్షుడును టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఘనంగ సన్మానించారు.

అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 03: జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నంద్యయ బుధవారం మెట్ పల్లి పట్టణం లోని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు వారి నివాసంలోమర్యాదపూర్వకంగా కలిసారు.అనంతరం సుజిత్ రావు నందయ్య ను ఘనంగా శాలువతో సన్మానించారు. వారితో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,మొగిలిపేట విడిసి మాజీ చైర్మన్ మహబూబ్ ఖాన్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,ఇబ్రహీంపట్నం మండల ఫిషర్మన్ అధ్యక్షులు మగ్గిడి నందం,కల్లెడ గంగాధర్, మామిడి రాజశేఖర్ రెడ్డి,సింగరపు అశోక్,ఇప్పపల్లి గణేశ్,బైండ్ల శ్రీకాంత్,కనుక దినేష్,ప్రభాకర్,ఎట్టెం మల్లేష్,ముద్దం ప్రశాంత్, మజ్జు,సమీర్ సర్కార్,యూత్ కాంగ్రెస్ నాయకులు,NSUI నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఖాతాలో మూడో సర్పంచ్.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి రూరల్ డిసెంబర్ 03: కోరుట్ల నియోజకవర్గం. మెట్ పల్లి మండలం. చింతలపేట గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట్ల చిన్నయ్య. ఉప సర్పంచ్ గా బోత్కూరి లింగారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక. జువ్వాడి నర్సింగ్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏకగ్రీవ సర్పంచ్ తోట్ల చిన్నయ్య.ఉప సర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి. శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి మీ రుణం తీర్చుకుంటా .

## అష్ట గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా రావుల లావణ్యా శ్రీనివాస్



ఆష్ట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా రావుల లావణ్య. శ్రీనివాస్, వార్డు మెంబర్లు నామినేషన్లు వేసిన దృశ్యం

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 3 అమృత తెలంగాణ బుధవారం ఆష్ట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రావుల లావణ్య, శ్రీనివాస్, మాట్లాడుతూ ఆష్ట గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారిని తన గుండెల్లో పెట్టుకొని వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని గత రెండు సంవత్సరాల నుండి ప్రజలకు చైతన్య పరుస్తూ గ్రామ అభివృద్ధిలో తన వంతు కృషి ఎంతో ఉందని కష్టసుఖాలకు ముందు ఉంటున్నానని నన్ను ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈరోజు సర్పంచ్ అభ్యర్థిగా రావుల లావణ్య శ్రీనివాస్ 1 వార్డ్ సభ్యులు మిద్ద ప్రమీల సురేష్ 2 వార్డ్ సభ్యులు గడ్డం వినోద్ 3 వార్డు సభ్యులు కౌడల్లా చిన్నన్న 5 వార్డ్ సభ్యులు బాసర గంగన్న 6 వార్డ్ సభ్యులు బొంగు సంతోష్ 7 వార్డ్ సభ్యులు సూర్గుల సావిత్ర(చిన్నక్క ) 8 సభ్యులు బ్యాగరి జ్యోతి దయాకర్ 9 వార్డ్ సభ్యులు శంభు లక్ష్మి భోజన్న బ్రహ్మంగావ్ నందు అష్ట నుండి ర్యాలీగా బయలుదేరి నామినేషన్ వేయనున్నారు అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని కోరుతున్నాము

# కూచాడి శ్రీహర్ రావును సన్మానించిన కోట లక్ష్మణ్



మాజీ డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు,ను సన్మానిస్తున్న ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కోట లక్ష్మణ్

నిర్మల్ / డిసెంబర్ 3 ( అమృత్ తెలంగాణ ) జిల్లా ప్రతినిధి. నిర్మల్ పట్టణంలో బుధవారం మాజీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు,ను శాలువాతో సన్మానించిన కోట లక్ష్మణ్, బొమ్మరిల్లు గంగాధర్. ఇటీవల విదేశాలకు వెళ్లి స్వదేశానికి తిరిగి వచ్చిన ఆయన ను , బుధవారం శాలువాతో సన్మానించారు. ఎస్సీ సెల్ యువ నాయకులు, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కోట లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా నాయకుల సహకారంతో పార్టీపరంగా సేవలందిస్తానని, పార్టీ కొరకు పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ కోటా లక్ష్మణ్, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బొమ్మరిల్లు గంగాధర్ పాల్గొన్నారు.


# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!



ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది. ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. అల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు!


నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. స్వర్గంలోరంభ- ఊర్వశి- మేనక లను కొట్టే అందగత్తెలున్నారా? ఇంద్రుని కుమార్తెల అందచందాల సమ్మోహనానికి గురి కాని మగాడున్నాడా? .. కానీ ఇప్పుడు ఆ అభిప్రాయం మార్చుకుంటారు. ఇదిగో ఇక్కడ ఆ ముగ్గురిని తలదన్నే అప్సరస ప్రత్యక్షమైంది. ఒకే ఒక్క లుక్కు చాలు.. అల్ట్రా బ్యూటీ ముందు పోటీపడలేక రంభ ఊర్వశి మేనక చేతులెత్తేస్తారు. పోటీ నుంచి నిరభ్యంతరంగా తప్పుకుంటారు. భారతీయ సినీపరిశ్రమలో దశాబ్ధ కాలంగా హవా సాగిస్తున్న మొరాకో బ్యూటీ నోరా ఫతేహి దేవతా సుందరి రూపంతో కుర్రకారు గుండెల్లో నిదురిస్తోంది. మతి చెడే అందంతో కవ్వించడంలోనే కాదు.. అద్భుతమైన డ్యాన్సింగ్ ప్రతిభతో హృదయాలను



గెలుచుకుంది. నోరా సోషల్ మీడియాల్లో బోల్డ్ ఫోటోషూట్లతోను పాపులరైంది. ఈ బ్యూటీ తాజా ఫోటోషూట్ నెవ్వర్ బిఫోర్ అంటూ కితాబిచ్చేస్తోంది యూత్. ప్రఖ్యాత బ్రైడ్స్ టుడే కవర్ పేజీ కోసం నోరా ఫోజులు గుబులు రేకెత్తిస్తున్నాయి. ఈ భామ వైట్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆ నుదుటిన పాపిడిబొట్టు.. నల్లని కాటుక కళ్లు.. మెడలో వెండి హారం.. చూడగానే భారతీయ ట్రెడిషన్ ని ఎలివేట్ చేస్తుంటే, జడలో పది మూరల మల్ల చెండు సువాసనలు కుర్రకారును మత్తులోకి దించుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే...లారెన్స్ మాస్టార్ కాంచన చిత్రంలో నోరా ఫతేహి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా తాజా అప్ డేట్ తెలియాల్సి ఉంది. మరోవైపు రియాలిటీ షోల జడ్జిగాను నోరా పాపులరైంది.

# కిల్లింగ్ లుక్స్‌తో మిల్కీ బ్యూటీ

ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు కావస్తుంది. 2005లో శ్రీ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించడంతో పాటు ఎన్నో ప్రత్యేక పాటల్లోనూ నటించిన విషయం తెల్సిందే. హీరోయిన్‌గా మిల్కీ బ్యూటీ ఈమధ్య కాస్త స్లో అయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఈమె ఇప్పటికీ వరుసగా సినిమాలు చేయడంతో పాటు వెబ్ సిరీస్‌ల్లో నటించడంతో పాటు మ్యూజిక్ వీడియోలను సైతం వదలడం లేదు. ఈమె చేసిన ఐటెం సాంగ్స్‌కి మంచి స్పందన వచ్చిన నేపథ్యంలో ముందు ముందు మరిన్ని చేసే అవకాశాలు ఉన్నాయి. సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఇలా అన్ని చోట్ల తన ప్రతిభను చూపిస్తూ తమన్నా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూనే ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్‌తో సినిమాల్లో నటించడం ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతూ వస్తుంది. స్కిన్ షో చేసిన పాత్రలతోనే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనూ నటించడం ద్వారా తమన్నాకు మంచి గుర్తింపు దక్కింది. ప్రస్తుతం ఈమె ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఆ సినిమాలో లేడీ అఘోరి పాత్రలో నటించడం ద్వారా సర్‌ప్రైజ్ చేయబోతుంది. అఘోరి పాత్రలో నటించేందుకు తమన్నా ఎలా ఒప్పుకుందంటూ కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



సినిమాలతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ఫోటో షూట్స్‌తో తమన్నా సోషల్ మీడియాలో సందడి చేస్తూనే ఉంటుంది. ఈసారి మిల్కీ బ్యూటీ కవ్వించే చూపులతో చంపేస్తోంది. వయసు పెరిగినా కొద్ది తమన్నా మరింత అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.




# సారీలో సెగలు పుట్టిస్తోన్న షామా సికిందర్!



బాలీవుడ్ టెంప్టింగ్ సంచలనం షామా సింకిందర్ హాట్ షో గురించి చెప్పాల్సిన పనిలేదు. నిక్కరేసినా..బికిని వేసినా..అందమైన చీర కట్టినా తనదైన మార్క్ ఎలివేషన్ తప్పనిసరి. చేతిలో సినిమాలు లేకపోయినా నెట్టింట క్రేజీ బ్యూటీగా వెలిగిపోతుందంటే? తనలో ఆ గ్లామర్ సీక్రెట్ అన్నదే కారణం. అందాల భామల్లో షామా షో మరింత ప్రత్యేకం. తనలో ఆ క్వాలిటీనే మిగతా భాలల నుంచి వేరు చేస్తుంది. యువత సహా పండు ముసలి వరకూ షామా హాట్ షోకి ఫ్లాట్ అయిపోవాల్సిందే. తాజాగా అమ్మడు మరోసారి సంప్రదాయ చీరకట్టులోనే చుక్కలు చూపిస్తుంది. ఇదిగో ఇక్కడిలా గులాబీ వర్ణం పువ్వుల డిజైన్ చీర మ్యాచింగ్ రవిక ధరించి వావ్ అనిపిపస్తుంది. చీరందమంతా షామా అందాల్లోనే దాగి ఉందా? అని ఆశ్చర్యం తప్పదు. సిగ్గులొలకబోస్తూ రెండు కళ్లు మూసుకుని పెదాలపై నవ్వుతో కుర్రాళ్లని అలా తొంగి చూసేలా చేయడం లేదు! ఒక ఫోటోలో అమ్మడి చెవులీలు హైలైట్ అని చెప్పాలి. డిజైన్ దిద్దులు అమ్మడి అందాన్ని మరింత ఫోకస్ చేస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే షామాలో సిసలైన అందాలు మరో ఎత్తుగా నిలుస్తున్నాయి. పైటలా సైడేసి అందాలు విందు చేసేసింది. షోల్డర్ లెస్ బ్లౌజ్ లో షామా ఎద అందాలు ఓ రేంజ్ లో మంటలు పుట్టిస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com